ప్రకాశం జిల్లా తేది:30.07.2024

కొత్తపట్నం పోలీస్ స్టేషన్ మరియు మెరైన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు.

పోలీసు స్టేషన్ల పరిసరాలు, పలు రికార్డులు పరిశీలన, పోలీస్ స్టేషన్ కు వచ్చే పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలి: జిల్లా ఎస్పీ గారు , నేర నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి.

బీచ్ ల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా మెరైన్ సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి మంగళవారం జిల్లా ఎస్పీ గారు కొత్తపట్నం పియస్ మరియు మెరైన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా & ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. బీచ్ లకి యాత్రికులు తరచూ వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంచనీయ సంఘటనలు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మెరైన్ సిబ్బందికి సూచించారు.

ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, రాత్రి బీట్ల పనితీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అదే విధంగా చెడునడత కలిగిన వ్యక్తుల కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సిబ్బంది తరచు గ్రామాల్లో పర్యటిస్తూ అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు.

అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాద్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలనే దానిపై పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ సిబ్బందికి సంబంధించిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు.






9392914740
PS - 9392914741
COASTAL SECURITY POLICE STATION




PRAKASAM POLICE
PRAKASAM POLICE
Page 1